నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మంచిర్యాల కుమ్రం భీం ఆసిఫాబాద్

ఆదివారం 5 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 5, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12




మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్‌కు భారీ షాక్

- పార్టీకి గుడ్‌బై చెప్పిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి, కొట్నాక్ రమేశ్
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచ్చయ్య సైతం..
- మ్యానిఫెస్టోకు ఆకర్షితురాలినయ్యే గులాబీ కండువా కప్పుకున్న : సరస్వతి
- పాల్గొన్న మంత్రి ఐకేరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే సక్కు, రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల
- కారెక్కేందుకు క్యూ కడుతున్న నేతలు

.. వివరాలు 8లో

మాట్లాడుతున్న చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ బాల్క సుమన్




చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, విప్ బాల్క సుమన్, చిత్రంలో ఎంపీ వెంకటేశ్ నేతకాని, నాయకులు

# వేలకోట్లున్నోళ్లా..? వేల కోట్లు తెచ్చినోళ్లా..?

మధ్య పేజీలో

## ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించాలి

- నియోజకవర్గంలో చేపట్టిన ప్రగతి మీ కళ్ల ముందే ఉంది
- బెల్లంపల్లిని అన్న, చెన్నూర్‌ను తమ్ముడు, పెద్దపల్లిని కొడుకు గుత్త పట్టుకున్నరు
- నాయకులను అర్రస్ పాడే విష సంస్కృతి మంచిది కానే కాదు
- ఇగ దళితులెవ్వరూ రాజకీయం చేయొద్దా..
- పైసలు పెట్టి ప్రజలను కొనగలరా
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇలాంటి చెత్త రాజకీయం ఎప్పుడైనా ఉందా
- అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌నే గెలిపించాలి
- విప్, చెన్నూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్

"చెన్నూర్ నియోజకవర్గ ప్రగతికి ప్రాణం పెట్టి పనిచేసిన. పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి మీ కళ్ల ముందే ఉంది. బెల్లంపల్లిని అన్న(గడ్డం వినోద్), చెన్నూర్‌ను తమ్ముడు(వివేక్), కొడుకు పెద్దపల్లి(వంశీకృష్ణ)ని గుత్త పట్టుకున్నరు. నాయకులను అర్రస్.. పాడి కొనుక్కుంటున్నట్లు సోషల్ మీడియాలో వస్తుంది. ఇలాంటి కార్పొరేట్ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. వాళ్ల హయాంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేయబోయే మ్యానిఫెస్టోను చూపించి ఓట్లు అడిగే దమ్ము లేక ఇలా చిల్లర రాజకీయాలు చేస్తున్నరు. వేల కోట్ల ఆస్తులున్న వాళ్లు కావాలో.. వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన నేను కావాలో ప్రజలే నిర్ణయించాలి. చెన్నూర్‌లో సంక్షేమ రాజ్యం ఇలాగే కొనసాగాలంటే మరోసారి గులాబీ జెండా ఎగరాలి" అని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ పేర్కొన్నారు. శనివారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలోని తన ఇంటిలో చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

- మంచిర్యాల, నవంబర్ 4(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

**నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ముథోల్** నియోజకవర్గాల్లో రెండు రోజులపాటు జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ'లు సూపర్ డూపర్ హిట్టు అయ్యాయి. భారీగా జనం తరలిరావడం, సీఎం కేసీఆర్ ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఆలోచింపజేసేలా ఉండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రైతుబంధు, కరెంటు, పింఛన్లు ఆగిపోతాయని తమ ప్రసంగంలో పేర్కొనడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఊళ్లకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పాలన, ఇంతకు ముందు ఇతర పార్టీల పాలనపై చర్చ పెట్టాలని సూచించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. గులాబీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం ఉధృతం చేశారు. భారీ ఎత్తున ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఇగ, సభకు వచ్చిన జనతరంగాన్ని చూసి ప్రతిపక్ష నాయకుల్లో వణుకు మొదలైంది. గులాబీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారనే తేలిపోవడంతో డిపాజిట్ వస్తోందా? లేదా? అనే సందిగ్ధంలో పడ్డారు.

- నిర్మల్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ)



.. మధ్యపేజీలో

# జయహో.. నాయకా..

విజయకేతనం చూపుతున్న సీఎం కేసీఆర్

భైంసా సభకు తరలివచ్చిన జనం

## గులాబీ శ్రేణుల్లో జోష్ నింపిన సీఎం కేసీఆర్ సభలు

## దండారికి వేళాయే..

- రేపటి నుంచి ఊరూరా వేడుకలు
- నేడు ఝరి గ్రామంలో భోగి పండుగ
- ఆటాపాటలతో మార్మోగనున్న గూడేలు
- గుస్సాడీ నృత్యాలు.. హాస్య నాటికలతో వినోదం
- దేవతలకు సంప్రదాయ పూజలు
- అతిథులకు ఆహ్వానం.. విందు



.. మధ్యపేజీలో